


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 22 | అక్టోబర్ | 2023 | పేజీలు: 10


## ఎన్నికల నియమావళి ఉల్లఘనలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చుః ఎస్పీ

**ఆత్మకూర్(ఎస్), అక్టోబర్20(మనం న్యూస్)ః** ఎన్నికల నియమావళి ఉల్లఘనలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం ప్రలోభాలను, అక్రమ రవాణాను పటిష్టంగా నిరోధించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల నియమ నిబంధనల మేరకు పటిష్ఠంగా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని వాహనాల తనిఖీల్లో ప్రజలు పోలీసు వారితో సహకరించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు గురించి సమీక్షించారు. అలాగే ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు సంబంధించి ప్రజలు ఫిర్యాదులు చేయవచ్చని ఫిర్యాదులు చేయడానికి సి-విజిల్, సువిధ యాప్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ లావాదేవీలు, నగదు బదిలీకి సంబంధించి నిఘా ఉంచామన్నారు. ఆయన వెంట డీఎస్పీ నాగభూషణం, ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# ఇతర పార్టీల వైపు... చూపులు వద్దు... !



- బిఆర్ఎస్ కౌన్సిలర్‌లకు.... దిశ నిర్ధేశం
- వార్డుల వారిగా సంక్షేమం అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించాలని ఆదేశం
- మళ్లి మనదే.... విజయమంటు ధీమా
- దురాజ్‌పల్లి పరిధిలోని ఓ గార్డెన్ హౌస్‌లో మంత్రి జగదీష్‌రెడ్డి బేటీ

**సూర్యాపేట అక్టోబర్ 20 మనం ప్రతినిధిః** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లి సమీపంలో బిఆర్ఎస్ కౌన్సిలర్‌లతో కలిసి ఓ గార్డెన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ కౌన్సిలర్‌లకు దిశనిర్ధేశం ..... చేసినట్లు తెలిసింది. వేల కోట్లతో నిధులు తీసుకువచ్చి జిల్లా కేంద్రం, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, పట్టణంలో మెయిన్ రోడ్డు వెడల్పు మొదలుకొని ఎన్నో విప్లమాత్మకమైన నిర్ణయాలు తీసుకుని కళ్లకు కట్టినట్లుగా అభివృద్ధి పూర్తి చేసి..... ప్రజలముందు ఉంచినట్లు, **మిగతా 2లో...**

## మొదటిదశ ర్యాండమైజేషన్ పూర్తిః కలెక్టర్



ఈవిఎం లను పంపిణి చేస్తున్న దృశ్యం

**సూర్యాపేట అక్టోబర్ 20 మనం ప్రతినిధిః** పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశామని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్‌ను ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధులలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4684 యూనిట్లను కేటాయించడం జరిగిందని, బ్యాలెట్ యూనిట్లు 1502, కంట్రోల్ 1502, వివి ఫ్యాడ్లు 1650, ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు పంపిణి చేసినట్లు తెలిపారు. హుజుర్‌నగర్ 1201, కోదాడ 1154, సూర్యాపేట 1057, తుంగతుర్తి 1272 బ్యాలెట్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ఆన్ లైన్ ఎన్నికల కమీషన్ నియమించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్ధేశిస్తుందని, మొదటి ర్యాండమైజేషన్‌కు సంబంధించి హర్డ్, సాఫ్ట్ కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామని, నియో జకవర్గంలో ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించే సమయంలో రాజకీయ ప్రజాప్రతినిధులు సమక్షంలో వాటిని పంపిణి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, అధనపు కలెక్టర్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, వివిధ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపుపై శిక్షణ తరగతులు



భువనగిరి, అక్టోబర్ 20 (మనం న్యూస్): శుక్రవారం నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా **మిగతా 2లో...**

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి



- రెండు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అనిత

**కోదాడ,అక్టోబర్ 20 మనం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అనిత అన్నారు. శుక్రవారం పట్టణంలో తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణ, పల్నాడు జిల్లాలకు చెందిన ఎక్సైజ్ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ క్రైమును ఆదుపు చేయాలని అధికారులను కోరారు. సరిహద్దు జిల్లాల అధికారులు పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ నిఘాను పటిష్ట పరచాలని, అవసరమైన చోట చెక్ పోస్టులను ఏర్పాటు చేయించాలని సూచించారు. నిరంతర రహదారి తనీఖీలు, ఉమ్మడి దాడులు నిర్వహించి గంజాయి, నల్లబెల్లం,పట్టిక,నాటు సారాయి ఇతర హానీకర మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. ఎక్సైజ్ క్రైమ్ నందు భాగస్వామ్యం అయిన పాత నేరస్తులను బైండోవర్ చేసి సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలన్నారు. విజయవాడ అడిషనల్ ఎస్పీ కెవిఆర్కె ప్రసాద్, నల్లగొండ అసిస్టెంట్ కమిషనర్ ఏ శంభు ప్రసాద్, సుబ్బారావు, డిఎస్ దుర్గాప్రసాద్,సీఐలు ఆర్ తిరుపతిరెడ్డి ,వై. శ్రీనివాస్,జె.నాగార్జున రెడ్డి,వికె వినయ్ కుమార్, ఎస్ కొండారెడ్డి,ఎం జయరావు, ఎస్సై కే సైదులు,పి సత్యనారాయణ,పి వెంకన్న,జి పవన్,పి దివ్య,కే జగన్ మోహన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.


హీట్ ఎక్కుతున్న నకిరేకల్ రాజకీయాలు 8లో

ప్రచార హోరు బీఆర్ఎస్ జోరు 9లో

దామరచర్ల యూత్ కాంగ్రెస్ నాయకుల నిరసన 10లో

## జాజు కిచన్‌ను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి



**మంత్రి ప్రారంభించిన జాజు కిచన్**

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ నందు ఏర్పాటు చేసిన జాజు కిచన్‌ను మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ప్రజలకు ఆహ్లాదకరమైన వాతవరణంలో మిని ట్యాంక్ బండ్ సేద తీరేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, ఉరుకులుపరుగుల జీవితంలో ఉదయం సాయంత్రం ఈ ప్రాంతంలో పట్టణ ప్రజలు కొతసేపు ఇక్కడి వాతవరణాన్ని ఆస్వదిస్తు పిల్లలతో ఆనందంగా గడుపుతున్నారన్నారు. ఇక్కడికి వస్తున్న పట్టణ వాసులకు మంచి రుచికరమైన ఆహార పథార్థాలను, నాణ్యత ప్రమాణాలతో అందించాలని, వారి మన్ననలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి ప్రకాశ్, బీరవోలు హర్ష, వల్దాస్ జానీ, ప్రోపరైటర్లు రణబోతు రాజేష్, రాకేష్‌రెడ్డి, షేక్ అబ్దుల్, చేపూరి అవినాష్, హర్ష, షఫి తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం**

**హుజూర్‌నగర్/పాలకీడు,అక్టోబర్20,మనంన్యూస్:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు హుజూర్‌నగర్, పాలకీడు మండలం జాన్‌పహడ్ గ్రామంలో శుక్రవారం సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలకు రూ. 2203, సాధారణ రకం ధాన్యం క్వింటాకు రూ. 2183 మద్దతు ధర ఇవ్వనున్నట్లు తెలిపారు. తెమశాతం 17కు మించకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు నరేందర్‌రెడ్డి, పాలకీడు మండల ప్రత్యేక అధికారి శంకర్, ఎంపీడీవో వెంకటాచారి, మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈవో శ్రీకాంత్, ఐకేపీ సీపీ సుజాత, కంప్యూటర్ ఆపరేటర్ సాయి, రైతులు యరగాని శ్రీనివాస్, మధుసుధన్‌రెడ్డి, మల్లీశ్వరి, లక్ష్మి, పద్మ, దుగ్గి బ్రహ్మం, లచ్చిరాంనాయక్, కటార శ్రీను, గోసుల శ్రీను, వెంకటేశ్వర్లు, సోసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగ తనిఖీలు



**తిరుమలగిరి, అక్టోబర్20 (మనం న్యూస్):** ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నందున మండలంలో రెండు చెక్‌పోస్టులలో పోలీస్‌లతో ఉన్న ఎస్ఎస్‌టి బృందాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని విధులపల్లి తండా సమీపంలో అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వెలిశాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24గంటల వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల అమలులో ఉన్నందున 50వేలకు మించి ఎవరు డబ్బులు తీసుకెళ్లిన జానకిలో దొరికినట్లయితే వాటిని సీజ్ చేస్తున్నారు. మద్యం, ఇతర వస్తువులు సరిపడా చేసినట్ల యితే వాటిని పట్టుకొని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్నారు.

# రాజకీయ ప్రతినిధుల సమక్షంలో పూర్తయినా ఈవీఎంల ర్యాండమైజేషన్



**భువనగిరి, అక్టోబర్ 20 (మనం న్యూస్):** రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి విడుత ఈ.వీ.ఎం.ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేటులో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్‌ల కేటాయింపు (ర్యాడామేషన్ ప్రక్రియ) పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. మొదటి విడుత ర్యాండమైజేషన్ కార్యక్రమంలో 25 శాతం అధికంగా బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. భువనగిరి నియోజక వర్గం సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 321 బ్యాలెట్ యూనిట్స్, 321 కంట్రోల్ యూనిట్స్, 359 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని, అలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 386 బ్యాలెట్ యూనిట్స్, 386 కంట్రోల్ యూనిట్స్, 432 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి (జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్) జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి కూర వెంకటే శ్వర్లు, సయ్యద్ ముల్తానిషా బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి నితీష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఇ.డి.ఎం. సాయికుమార్త తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లావాదేవిలపై ప్రత్యేక నిఘా: కలెక్టర్



**సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్**

**సూర్యాపేట అక్టోబర్ 20 మనం ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బ్యాంకింగ్ లావాదేవిలపై ప్రత్యేక నిఘా ఉంచామని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ లావాదేవీల పర్యవేక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని బ్యాంకులు, డిజిటల్ లావాదేవీలపై జరుగుతున్న నగదు మార్పిడిపై ప్రత్యేక నిఘాను ఉంచి ఎప్పటికప్పుడు వివరాలను ఈ ప్రత్యేక కమిటీ సేకరిస్తుందని, ఎన్నికల నిబంధనలు పాటిస్తు రోజువారి నగదు మార్పిడి వివరాల నివేదికలు అందించాలని కమిటీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం బాపూజీ, ఏఓ సుదర్శన్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరికలు



**పార్టీ కండువ కప్పుతున్న దృశ్యం**

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 48వ వార్డు నుండి స్థానిక కౌన్సిలర్ వెలుగు వెంకన్న నేతృత్వంలో బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన సూమారు 50 మంది కార్యకర్తలు శుక్రవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి హస్తం పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోదాల రంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, శనగాని రాంబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల వైపు....చూపులు వద్దు...!

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని, ప్రజా ప్రతినిధులకు వివరించినట్లు సమాచారం. వీటికి సంబంధించి ప్రతి గడప గడపకు సంక్షేమ అభివృద్ధి పనుల అవశ్యకతను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకు ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డులలో ప్రచారం నిర్వహించాలని మంత్రి ఆదేశించినట్లు తెలుస్తుంది..... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి మనమే విజయం సాధించబోతున్నామని మంత్రి భరోసా ఇచ్చినట్లు వినికిడి.... వార్డుల వారిగా ప్రతి కౌన్సిలర్ సభలు సమావేశాలు నిర్వహించుకుని ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధితో పాటు.... ఇటివల బిఆర్స్ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో పేర్కోన్న సంక్షేమ పథకాలు వార్డులలో అమలు చేస్తామని వివరించాలని కౌన్సిలర్‌లకు సూచించినట్లు విశ్వసనీయసమాచారం.....

**ఇతర పార్టీలవైపు చూపులోద్దు: మంత్రి**

పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల ప్రలోభాలకు లోనుకావొద్దని మంత్రి సమావేశంలో పాల్గోన్న ప్రజా ప్రతినిధులకు హితబోద చేసినట్లు తెలుస్తుంది...

## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపుపై శిక్షణ తరగతులు

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి విధులు, కేటాయించిన ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణా తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

- ఎమ్మెల్యే సైదిరెడ్డిగా ప్రజల గుండెల్లో ఉన్న
- హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్,అక్టోబర్20,మనంన్యూస్:** ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యేగా గెలిచి బాధ్యతగా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తూ రూ. 3500కోట్ల రూపాయల నిధులతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత 30సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి పనులు చేపట్టి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2019ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నే టి వరకు నియోజకవర్గ ప్రజలు, జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. హైవే రోడ్డు విస్తరణ, రింగ్‌రోడ్డు విస్తరణ లో భాగంగా రహదారి వెంట ఇండ్లు కోల్పోయిన నిరుపేదలందరికి ఫణిగిరి గట్టు వద్ద అసంపూర్తిగా ఉన్న సింగిల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తిచేసి అందజేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉన్నాయని సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 3వేలు, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి రూ. 15లక్షల ఆరోగ్య భీమా పథకం, రైతుబంధు, రైతుభీమా, రూ. 400లకే గ్యాస్‌సిలిండర్, రేషన్‌ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉంటానని పదవుల కోసం, స్వలాభం కోసం కాకుండా మార్పు కోసమే రాజకీయాల్లో కి వచ్చానన్నారు. నాతో ప్రయాణం చేయలేని వారే పార్టీని వీడుతున్నారని వారి వలన పార్టీకి ఎటువంటి నష్టం లేదని నియోజకవర్గ వ్యాప్తంగా 120మంది బీఆర్ఎస్ సర్పంచ్‌లు, 60మంది ఎంపీటీసీలు, 15మంది పీఏసీఎస్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, సోసైటి డైరెక్టర్లు, వార్డుమెంబర్లు, బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని ఈ ఎన్నికల్లో కూడా 100శాతం గెలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జిల్లేపల్లి వెంకటేశ్వర్లు(జేవీఆర్), డా. కేఎల్ఎన్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, సోమగాని ప్రదీప్‌లు పాల్గొన్నారు.

# ప్రతి మండలం పాత్ర కీలకం: వట్టె జానయ్య

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో బిఎస్పీని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, గడపగడపకు తీసుకెళ్లాని, ప్రతి మండల ం పాత్ర ఎంతో కీలకమైందని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం భజన తండాలో భూక్యా నాగు నాయక్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కార్యకర్తలందరు కలిసి కట్టుగా పని చేసి గెలుపు కోసం కృషి చేయాలని,బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడే సమయం అసన్నమైందని, ఇన్ని సంవత్సరాలు ఓటు బ్యాంకు రూపంలోనే కనపడ్డ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డలు ఆలోచించి బహుజన వాధాన్ని ముందుకు తీసుకెళ్లాలని


కార్యక్రమంలో మాట్లాడుతున్న వట్టె

సూచించారు. అభ్యర్థిగా సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటి చేస్తున్న తనకు మద్దతు పలికి గెలిపించాలని కోరారు. అసెంబ్లీలో బహుజన బిడ్డగా అడుగు పెట్టి రాజ్యంగంలో మనకు కల్పించి న హక్కులను సాధించేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు. అనంతరం పిల్లల మర్రి గ్రామంలో జెర్రిపోతుల సత్యనారాయణ నివాసంలో ఎల్లమ్మ పండుగ, పట్టణంలోని 07,17వ వార్డులలో ఏర్పాటు చేసిన దుర్గమాత మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకుని, అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చివ్వెంల మండలం వట్టి కాంపాడ్ గ్రామానికి చెందిన వీరబోయిన సైదులు యాదవ్ అనారోగ్యం తో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ నాయక్, బుచ్చయ్య, జానకి రాములు, సుమన్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి రూపురేఖలు మారాయి: గాదరి



**తిరుమలగిరి అక్టోబర్ 20 మనం న్యూస్:** ఒకనాడు హత్యరాజకీయాలతో అట్టుడుకిన తుంగతుర్తి నియోజకవర్గ గడ్డ నేడు ప్రశాంత వాతవరణంలో ఎంతో అభివృద్ధి చెందిందని, దీనికి బిఆర్ఎస్ పార్టీ తొమ్మిన్నర సంవత్సరాల పాలనే నిదర్శనమని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. శుక్రవారం నూతన్‌కల్, అర్వపెల్లి మండలాలలోని యోగానంద లక్ష్మీ నర్సింహా స్వామి, సీతారామ చంద్ర స్వామి ఆలయాల్లో బిఆర్ఎస్ వ్యవస్థాపక అధినేత కేసిఆర్ అందించిన బిఫామ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ...... చిన్న వయసులోనే బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తనను గుర్తించి తుంగతుర్తి నియోజకవర్గానికి మొట్టమొదటిగా టికెట్‌ను కేటాయించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడంతో ఈ ప్రాంత ప్రజలందరు ఆదరించి విజయాన్ని అందిచారని, అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని, ఎన్నో సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన గులాబి పార్టీని మూడోవ సారి ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. రెండు పర్యాయాలు అసెంబ్లీకి పంపించిన ఈ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి ఏంటో కళ్లకు కట్టినట్లు చూపించానని, గ్రామాలకు వెళ్లి చూస్తే తనకు ఎంతో సంతోషంగా ఉందని, కాళేశ్వర జలాలతో పచ్చని పైరులా మార్చి, ధాన్య రాశులతో విరజిల్లుతుందని, ఆర్థికంగా అన్నధాతలు ఎంతో అభివృద్ధి చెందారని, మళ్లి హ్యాట్రిక్ విజయం అందిస్తే ఈ ప్రాంతాన్ని రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాన్నారు.

# పేదోళ్ల రక్తం తాగే రాంబంధులు: సంకినేని


రథయాత్రలో మాట్లాడుతున్న సంకినేని

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** పేదోళ్ల రక్తాన్ని తాగే రాబంధులందరు మాజీ ఎమ్మెల్యే దామోదర్‌రెడ్డి నుండి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దగ్గర చేరారని, మంత్రి చూట్టు అలీబాబా 40 దొంగల మూఠ ఉన్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం రెండో రోజు ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా సూర్యాపేట మండలం కుసుమవారి గుడెం, రాయిని గుడెం, కేసారం, టేకుమట్ల, యండ్లపల్లి, హనుమాతండా, రామారం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో బలిధానంతో సాధించుకుంటే ఆంధ్ర ఉద్యోగులు, ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిపోతారని, ఇక్కడి యువతకు సూమారు లక్షా మూప్పై వేల ఉద్యోగాలు లభిస్తాయని అని చెప్పిన కేసిఆర్ యువతకు ఉద్యోగ అవకాశలు అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. విద్య, వైద్యంలో వెనుకంజలో రాష్ట్రం మద్యం విక్రయాలలో మాత్రం ముందంజలో ఉంచాడని ఎద్దేవా చేశాడు. ఆర్టీసి, విద్యుత్, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపాడని, 2009 నుండి ఇప్పటి వరకు తాను జిల్లాలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తు, పేదల పక్షాన పోరాటం చేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని తనకు ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శశిధర్, చంద్రారెడ్డి, వెంకన్న, యుగేంధర్, శివాజీ, రమేష్, వెంకన్న, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖనాలను పరిశీలించిన డిఎంహెచ్ఓ


ఆసుపత్రులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద, ఇమాంపేట పల్లె దవఖానాలను శుక్రవారం డిఎంహెచ్ఓ కోటాచలం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటు వైద్య సేవలను అందించాలని సూచించారు. ఆసుపత్రులలో సాధారాణ కాన్పులు ఎక్కువగా జరపాలని, రక్త పరీక్షలు టీ హబ్‌కు పంపాలని ఆదేశించారు. అనంతరం పల్లె దవాఖానలలో చికిత్స తీసుకుంటున్న మహిళలను వైద్య సేవలపై ఆరా తీశారు. పక్కనే ఉన్న ప్రకృతివనం, హారితహారం నర్సరీలను సందర్శించారు.

# అన్నదాన కార్యక్రమానికి అథితిగా పాల్గోన్న డీఎస్పీ



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని 19వ వార్డు భగత్ సింగ్ నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణరమేష్ శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి డీఎస్పీ నాగభూషణం ముఖ్య అథితిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... దుర్గామాత ఉత్సవాలను భక్తులు ఎంతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తు జాగ్రత్తగా వేడుకను పూర్తి చేసుకోవాలన్నారు. బాటసారులకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టడం ఎంతో మంచి ఆలోచనని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కోరారు. అంతకు ముందు అక్కడ చేపట్టిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు.

# దుర్గామాత మండపం వద్ద అన్నదానం



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** పట్టణంలోని కూరగాయాల మార్కెట్ నందు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆలయ కమిటీ సభ్యులు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు, గట్టు శ్రీనివాస్, గోదాల రంగారెడ్డి, స్వామి నాయుడు, పిల్లల రమేష్‌నాయుడు, వల్దాస్ దేవేందర్, ఫరూక్‌ఖాన్, రమణారెడ్డి, ధర్మనాయక్, తదితరులు పాల్గోన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న అధికారులు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తిరుమలగిరి అక్టోబర్ 20 మనం న్యూస్:** మండల పరిధిలోని వెలిశాల, కుంటతండా తిరుమల గిరి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిఓ బీంరెడ్డి విజయ్‌కృష్ణరెడ్డి, ఏఓ వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు తమ ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు ఏ గ్రేడ్ రూ.2223, బిగ్రేడ్ రూ.2183లను పొందవచ్చునని వివరించారు.

## గాదరిని అధిక మేజార్టీతోగెలిపించాలి



**సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు**

**తిరుమలగిరి అక్టోబర్ 20 మనం న్యూస్:** స్థానిక శాసన సభ్యుడు గాదరికిషోర్‌కూమార్‌ను మూడవసారి భారీ మేజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కూమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని మర్రికుంట, చింతకుంట తండాలలో బూతు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గులాబీ పార్టీ అభ్యర్థిగా గాదరి కిషోర్‌కూమార్ హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కొరారు. ఈ నెల 29న ముఖ్యమంత్రి కేసిఆర్ మండల కేంద్రంలో జరుగనున్న సభకు భారీ ఎత్తున కార్యకర్తలు ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, ఎంపిపి స్నేహలత, సర్పంచ్ శాతవాహనారావు, నాయకులు రవి, వేణుగోపాల్‌రెడ్డి, వెంకన్న, బాస్కర్, ఆంజనేయులు, యాకూబ్, సికింధర్, మౌలానా, చారీ, తదితరులు పాల్గోన్నారు.

## కనుక దుర్గమాత వద్ద మహా చండి హోమం



**హోమం నిర్వహిస్తున్న భక్తులు**

**పెన్‌పహాడ్, అక్టోబర్20(మనం న్యూస్):** మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ వద్ద దుర్గభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మాత విగ్రహం వద్ద శుక్రవారం జడ్పీటీసీ మామిడి అంజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆనంతరం మహాచండి హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని మండల ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిలలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు దంతాల వెంకటేశ్వర్లు, మలిగిరెడ్డి సంజీవరెడ్డి, బైరెడ్డి నాగార్జునరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, వాణ, జాయమ్మ, రాములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత విభాగం రాష్ట్ర సెక్రటరీగా బద్దం యాదగిరిగౌడ్ నియామకం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్20(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బద్దం యాదగిరిగౌడ్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ కల్లుగీత విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమించారు. ఈసంస్థ రాష్ట్ర ఛైర్మన్ కేశం నాగరాజుగౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈనియామకానికి సహకరించిన పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ , మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జనాభా దమాషా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులను కేటాయించాలి



**సమావేశంలో మాట్లాడుతున్న నాయకలు**

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 20 మనం న్యూస్:** జనాభా దమాషా ప్రకారం దళితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జేట్‌లో నిధులను కేటాయించాలని, వారి అభ్యాన్నతికి ఖర్చు చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులను, హత్యలు, ఆత్యచారాలను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టాలు తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూటిఎఫ్ కార్యాలయంలో ఎఐఎ డబ్ల్యూయు, కెవిపిఎస్, బికెయంయు, డిఎస్ఎమ్ సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రాజ్యాంగం, రిజర్వేషన్, రక్షణ, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ ఏర్పాటు, దళితులపై జరుగుతున్న హత్యలు, అత్యచారాలను ఆరికట్టాలని డిమాండ్ చేస్తు రౌండ్ టెబుల్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మట్టిపెల్లి సైదులు, కోటగోపి, ధనుంజయ్, రాములు, తల్లమల్ల హస్సేన్, సత్యనారాయణ, వెంకట్, ఖరీం, తదితరులు పాల్గోన్నారు.

## చర్లగూడెం,కిష్టరాంపల్లి ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**మర్రిగూడ, అక్టోబర్ 20 (మనం న్యూస్):** పాలకులు వాగ్దానాలు తప్ప పనులు పూర్తి చేయడంలో విఫలం చెందారని సంవత్సరాల తరబడి చర్లగూడెం కిష్టరాంపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలం చెందారని వెంటనే భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం రోజు సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన మర్రిగూడ సిపిఎం ఆఫీసులో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున మాట్లాడుతూ భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి వెంటనే పరిహారం అందించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడెకరాల భూమి, దళిత బంధు గృహ లక్ష్మీ లాంటి పథకాలు అమలు చేయడంలో విఫలం చెందారని ఆయన అన్నారు. కనీసం శాసన సభ్యులకు ఇచ్చిన దళిత బంధు పేర్లు ప్రతిపాదన చేయడంలో గోరంగా విఫలం చెందారని అన్నారు. దేశ రాజకీయాలలో బిజెపి ప్రజలను వంచించడానికి మరొకసారి మునుగోడులో ప్రయోగం చేయ చూస్తున్నదని ప్రజలు తిప్పికొట్టాలని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో సిపిఎం తన సత్తా ఏమిటో చూపించనున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఈనెల 28న మర్రిగూడ మండల కేంద్రంలో విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కొట్టం యాదయ్య, చల్లం ముత్యాలు, మైల సత్తయ్య చొప్పరి హనుమంతు, ఉప్పునూతల వెంకటయ్య పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు





– 25వ వార్డులో అన్నదాన కార్యక్రమం

**హుజూర్‌నగర్,అక్టోబర్20,మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో శుక్రవారం అమ్మవారిని శ్రీ సరస్వతిదేవి గా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గాన లహరి భక్తులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య-అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టువముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు. 25వ వార్డులో అన్నదాన కార్యక్రమం.... పట్టణంలోని 25వ వార్డు సీతారాంనగర్‌లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదెర్ల శ్రీనిఆస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, ఉత్సవనిర్వహకులు సులువ చంద్రశేఖర్, నాగలక్ష్మి, రామూర్తి, లాలు, శివశంకర్, రమేష్, శ్రీనివాస్, వెంకన్న, ఉపేందర్, కృష్ణమూర్తి, లోకేష్, ఉపేందర్, లక్ష్మణ్, రమేష్, ఉదయ్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం నాంపల్లి జడ్పిటిసి ఏవీ రెడ్డి



**నాంపల్లి మనం న్యూస్:** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామ నివాసి పోలగొని యాదయ్య ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లినాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించీ, మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. వారి వెంట ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వట్టికోటి సుధాకర్,చలమల్ల నరేందర్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టనబోయిన శ్రీశైలం, చాపల యాదయ్య, వార్డు సభ్యులు బుషిపాక వెంకటేశ్వర్లు, త్రివేణి సంగమం చైర్మన్ ఈదశేఖర్,ఎదుల్ల రాములు, డ్రైవర్ బిక్షమయ్య, కొత్తగోల్ల రాజయ్య, నక్కనబోయిన మల్లేష్,గోపు అంజి, జి. సత్తయ్య ఉన్నారు.

## మహా పాదయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయండి



**కరపత్రాలను ఆవిష్కర్తిస్తున్న నాయకులు**

**తిరుమలగిరి, అక్టోబర్20(మనం న్యూస్):** నవంబర్ 7వ తేదిన హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానకి రాములు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆంసఘం ఆధ్వర్యంలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన మోడి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడక పోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. యాదయ్య, బి. నాగార్జునమాదిగ, కే. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలి

## • బొల్లం మల్లయ్య యాదవ్, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్ రావు.



**కోదాడ,అక్టోబర్ 20 మనం న్యూస్:** వచ్చేనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎఆర్ఎఆర్ పంక్షన్ హాల్ జరిగిన కోదాడ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గత తొమ్మిది సంవత్సరాల్లో కోదాడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరాటంకంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కడతాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని కోరారు.కనీసం 50వేల మెజారిటీ తగ్గకుండా విజయం నమోదు చేస్తామని అన్నారు. ప్రచార యాత్రలో ఏ ఊరికి వెళ్ళినా ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గులాబీ జెండా రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రగతి రథ చక్రాలు ఆగిపోవద్దంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ కు ఓటు నమోదు చేయాలని ఆయన కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లైతే మళ్లీ చీకటి రోజులు అలుముకొని రాష్ట్రం అంధకారంలోకి కూరుకుపోతుందన్నారు.క్యాడర్ లేని కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో ద్వితీయ స్థానం కోసం కాంగ్రెస్ తో పోటీపడుతున్నదని విమర్శించారు. నాయకత్వ లోపంతో కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. వ్యవసాయానికి 3 గంటలు చాలనే కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటెయ్యాలా? 24 గంటలు ఉచిత విద్యుత్,రైతు బంధు,రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టిన కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ కు ఓటెయ్యాలనేది ఓటర్లు నిర్ణయించుకోవాలి.ఆసరా పెన్షన్లు,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీ,దళిత బంధు వంటి పథకాలు ఇతర రాష్ట్రాల నేతలను సైతం ప్రభావితం చేశాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, నిత్యం ప్రజల్లోకి అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న నాకు మీ సంపూర్ణ మద్దతు ఉండాలని తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడపగడపకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు,అన్ని స్థాయిల చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే

## • మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు





**అడవిదేవులపల్లి, అక్టోబర్ 20, (మనం న్యూస్):** గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేస్ఆర్ ప్రభుత్వానిదేనని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరావు అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్చాయి పాలెం, బంగారి గడ్డ తండ, తాడిచెట్టు తండ, ఇందిరానగర్, గాంధీ నగర్, కాల్వకట్ట, గోన్యతండ, బంజార తండ, అడవిదేవులపల్లి తదితర గ్రామాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన తండాల ప్రజలు, మహిళలు తండోప తండాలుగా తరలివచ్చి మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరావుకు అపూర్వంగా స్వాగతం పలికారు. గిరిజన మహిళలు సంప్రదాయంగా నృత్య ప్రదర్శనలు చేసి అలరింపజేసారు. పలువురు శాలువాలు, పూల దండలతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారయాత్ర నుద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్రావు మాట్లాడుతూ .. అడవి. దేవులపల్లి మండలంలోని ప్రతి తండా , ప్రతీ గ్రామం ప్రజలతో తనకు ఓ సుదీర్ఘకాలం అనుబంధం ఉందన్నారు. గ్రామాలు, తండాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని, అందులో భాగంగానే, రోడ్లు, విద్యుత్, సాగునీరు, త్రాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసానన్నారు. టేలాండ్ భూములు కలిగిన ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మంజూరు చేయించడం జరిగిందన్నారు. పోడు పట్టాలు, అసైన్డ్ భూముల పట్టాలు పంపిణీకూడాచెసామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉలచ్చాయ పాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని పలు ఆవాసాలలో అభివృద్ధి పనులు చేపట్టి 19 కోట్లు 3 లక్షల 24 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో భాగంగా 11 కోట్లు 7 లక్షల 7వేల రూపాయలు మంజూరు చేయించానన్నారు. గోన్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో భాగంగా మొత్తం 7కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి 4. కోట్ల 24 లక్షల రూపాయలు, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి 2 కోట్లు 76 లక్షల రూపాయలు మంజూరు చేసామని వివరించారు. సీఎం కేస్ఆర్ ప్రభుత్వంలో అనేక పథకాలు తీసుకువచ్చి అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలు, తండాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలకు చేరువైన ప్రభుత్వంకెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలంతా ఆనందంగా ఉండటంతో తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. పేదప్రజల అభ్యున్నతి కోసం తాను నిరంతరం శ్రమిస్తున్నానన్నారు. నవంబర్ 30న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మూడవ సారి ముచ్చటగా కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావడంఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ కుర్రా సేవ్యనాయక్, వైస్ ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి గోపినాథ్,, మాజీ ఎంపిపి కురాకుల మంగమ్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చినరామయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూరాకుల గోపినాథ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మరెడ్డి,మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున, బిఆరెస్ సీనియర్ నాయకులు ఎం. సూర్యానాయక్, ఏఎంసీ చైర్మన్ భైరంబుచ్చయ్య, సర్పంచులు కుర్ర ఫకీరా,కుర్ర సుజాత, బీమ్లా నాయక్, స్వామి, కొమ్ముల కొండలు, పేరుపాళ్ళ శ్రీనివాస్, ప్రియాంక,రామావత్ బాలు నాయక్,పిల్లి వెంకటేశ్వర్లు ఎంపీటీసీలు, కుర్ర కాంతి కృష్ణ కాంత్, అవంటూ లింగయ్య,ఉప సర్పంచులు, కేశబోయిన కొండలు, AMC డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు,మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు కొర్ర అశోక్ నాయక్, వార్డ్ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గిరిజనులకి టిక్కెట్ కేటాయించాలి

## • సెల్ మండల అధ్యక్షుడు రమావత్ దశరథ్ నాయక్-

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 20, (మనం న్యూస్ ):** మిర్యాలగూడ జనరల్ స్థానం లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకి టిక్కెట్ కేటాయించాలి ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు రమావత్ దశరథ్ నాయక్ కోరినారు. శుక్రవారం మండల పరిధిలో ని బాలేంపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆయన పాల్గొని మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి కేతావత్ శంకర్ నాయక్ అని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండలం లో రెండు సార్లు ఎంపీపీ గా, ఒక్క సారి జడ్పీటీసీ గా మరియు పట్టణ అధ్యక్షుడుగా, బ్లాక్ కాంగ్రెస్ గా,రెండోవ సారి నల్గొండ జిల్లా అధ్యక్షుడుగా పని చేసిన ఆయన ఒక్క చిన్న స్థాయి లీడర్ నుంచి పెద్ద స్థాయి నాయకులని కలుపుకొని పోయే వ్యక్తి మన గిరిజన బిడ్డ కేతావత్ శంకర్ నాయక్ అని తెలిపారు.కావున ఈ సారి మిర్యాలగూడ బరిలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకి అవకాశం ఇవ్వాలనిఅడవిదేవులపల్లి కాంగ్రెస్ పార్టి మండల ఎస్టి సేల్ అధ్యక్షుడు రమావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సేల్ మండల వైస్ ప్రెసిడెంట్ రమావత్ మోతీలాల్ నాయక్ బంగారు నాయక్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో పంపిణీ చేసే వస్తువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## నల్గొండ డివిజన్ వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ రాజాకృష్ణ



**కోదాడ,అక్టోబర్ 20 మనం న్యూస్:**తెలంగాణ ఎన్నికల విధులలో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్ లో చేపడుతున్న తనిఖీలో భాగంగా సరైన పత్రాలు లేని మరియు ఎన్నికలలో ఉచితంగా పంచే అవకాశం ఉన్న వస్తువులు గుర్తించడం జరుగుతుంది. అందులో బాగంగా గురువారం మరియు శుక్రవారంలలో Rs.31,64,243 /-విలువగల రెడీమేడ్ దుస్తులు మరియు Rs.1,17,930 /-విలువ గల టాయ్స్ నీ గుర్తించి సీజ్ చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా నల్గొండ డివిజన్ వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ రాజాకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దుగా గల ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. సరైన పత్రాలు లేని వస్తువులను తరలించిన మరియు ఎన్నికలకు పంపిణీ చేసే వస్తువులను తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీలలో ఏ సిటీవోలు పషియుద్దీన్,బి శ్రీను వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా కుమ్మర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలుకూరి బిక్షం



**మనం న్యూస్ నాంపల్లి:**నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల గ్రామం TP గౌరారం వాస్తవ్యుడు కుమ్మర ముద్దుబిడ్డ సామాజిక సేవ రంగంలో చురుకుగా క్రియాశీల పాత్ర పోషిస్తున్న కుమ్మర సంగం సీనియర్ నాయకులు కుమ్మర ముద్దుబిడ్డ గౌరవనీయులు చిలుకూరి బిక్షంని వారి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం 1355/07 రాష్ట్ర కమిటీలో వారిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతుంది రాష్ట్ర కమిటీ. తెలంగాణ కుమ్మర్ల సంఘం1355/07రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య రాష్ట్ర అధ్యక్షులు నిలిగొండ లక్ష్మణ్ కుమ్మర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు తల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దిని అమ్మ వారు సరస్వతి దేవిగా దర్శనం



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 20, (మనం న్యూస్):** అడవిదేవులపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహిషాసుర మర్దిని దేవాలయంలో అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీ మహా సరస్వతిగా దర్శనమిచ్చారు. మొదటగా శ్రీ మహా గణపతి పూజ తదు పరి అమ్మవా రికి శ్రీ సూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు, సహస్రనా మాలతో, భూ సూక్త, దుర్గాసూక్త పారాయణములతో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరము ఆలయ అర్చ కులువెల్లటూరి రామ్మోహన్ చేతులమీదుగా చిన్నారులకు అక్షరా భ్యాసము కార్యక్రమాలు నిర్వహించినారు.. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు



**వేములపల్లి అక్టోబర్ 20(మనం న్యూస్):** కనకదుర్గాదేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారంమండలంలోని శెట్టిపాలెం గ్రామంలోఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మ వారి పుట్టినరోజు (మూలా నక్షత్రం) సందర్భంగా అమ్మ వారి సన్నిధిలో హిందూ యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలుఇరుగు మంగమ్మ వెంకటయ్య, సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కట్టా మట్టమ్మ వెంకటయ్య, చిరుమర్రి రమణయ్య గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు చిరుమర్రి శ్రీనివాస్, వెంకన్న, జానకయ్య, శంకర్, గిరి, మహేష్, గణేష్, సత్యం, రాఘవేంద్ర, సిద్దార్థ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో పెరటి తోటలు పెంచాలి



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 20 (మనం న్యూస్):** శుక్రవారం రోజున ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తల్లుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల కుటుంబ సభ్యులకు పిల్లల పోషణ స్థితి గురించి తెలిపి పోషకాహారం ప్రతి ఒక్కరు తినాలని, ప్రతి కుటుంబంలో పెరటి తోటలు పెంచాలని అన్నారు. నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగుంట శ్రీశైలం మాట్లాడుతూ అంతిమ లక్ష్యంగా బాలికలు, తల్లులు, మహిళలు, పోషణ ఆహారం లోపం లేకుండా చూడాలని అన్నారు.

## టోల్ ప్లాజా వద్ద కారును ఢీకొట్టిన లారీ

**మాడుగులపల్లి అక్టోబర్ 20 (మనం ప్రతినిధి)** కారును ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలో టోల్ ప్లాజా వద్ద చోటు చేసుకుంది శుక్రవారం ఉదయం 6.45 గంటలకు, మాడ్గులపల్లి టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడ కు చెందిన M.రామానుజ చార్యులు, తన భార్య మంగాతాయరు తో తన స్విఫ్ట్ డేజీర్ కారు No. AP24AU 2666 గల దానిలో హైదరాబాద్ కు వెళ్తూ మార్గ మద్యలో, టోల్ ప్లాజా వద్ద, కారు వెనుక నుంచి లారీ TS 05 UC 6788 డ్రైవరు తన లారీని అజాగ్రత్తగా నడిపి ముందు వెళు న్నా కారును ఢీకొట్టగా కారుకు డామేజ్ అయిందని కారులో ఉన్నవారికి ఎవరికి గాయాలు కాలేదని M. రామానుజ చార్యులు స్నేహితుడు అనంత రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని మాడ్గులపల్లి ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

**చిట్యాల, అక్టోబర్ 20(మనం న్యూస్):** చిట్యాల పట్టణంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను మరియు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నకిరేకల్ నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నర సంవత్సరంలో చిరుమర్తి లింగయ్య చేసినటువంటి అభివృద్ధి ఏ నాయకులు చేయలేదు అని. అదేవిధంగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలందరికీ సేవ చేస్తూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా ఉండాలనే ఆలోచన కలిగిన వ్యక్తి చిరుమర్తి లింగయ్య. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి



చిరుమర్తి లింగయ్య గెలుపులో భాగస్వాములు కావాలి. సౌమ్యుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు చిరుమర్తి లింగయ్య కారు గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి గడప, ప్రతి పల్లె లింగయ్య గెలుపు కోరుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, సిలువెరు మౌనిక శేకర్, పందిరి గీత రమేష్, జామండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోధుమగడ్డ పద్మ జెలేందర్ రెడ్డి, కి5 ఆప్షన్ సభ్యులు,ఎండీ శుకుర్, ఎండీ జమిరొద్దీన్, రుద్రవరం యాదయ్య మరియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, మెండే సైదులు, వరకంతం రాజీ రెడ్డి, జగిని బిక్షం రెడ్డి, శీలా సత్యనారాయణ, బుర్ర రెడ్డి దాసరి నరసింహ, మరగొని రమేష్, కొల్లోజు శ్రీనివాస్, కందాటి రమేష్ రెడ్డి, బోలుగురి సైదులు, గంట శ్రీనివాస్ రెడ్డి, వరకంతమ్ నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షులు చిత్రగంటీ ప్రవీణ్ చిత్రగంటి నాగరాజు, జీట్ట రమేశ్, అవుల ఆనంద్ కంభంపాటి నరసింహ, గండమల్ల శంకర్, సుంచు సైదులు, సంత్ సింగ్, ఎండీ సమీర్, జయరపు శివ, జోగు శ్రీకాంత్, ఎండీ నజీర్, ఎండీ ఉమర్, హరీశ్, ఎస్.కె అన్వర్, ఎస్.కె నజీర్,ఎస్.కె రజాక్, తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి గారి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వల్లమల్ల యాదగిరి కి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చిన్నారి సితార కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహకారం



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 20 (మనం న్యూస్):** డెంగ్యూ ఫీవర్ తో మృతి చెందిన చిన్నారి సితార కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహకారం అందించడం జరిగింది. మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సాయిని కిరణ్ కుమార్తె చిన్నారి సితార(4) ఇటీవల డెంగ్యూ జ్వరంతో నల్గొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ (గురువారం) ఉదయం సమయంలో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ తో కలిసి కొప్పుల హరిదీప్ రెడ్డి (కే హెచ్ ఆర్) సహకారంతో 10 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు స్థానిక యువజన సభ్యులు పొన్నగాని జహంగీర్ గౌడ్, నాతి రాజు, ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి తిరుమల్ రెడ్డి, శిగ శ్రీను, మజ్జిగ నరేష్, శిగ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గడప గడప ప్రచారం



**గుండాల,, అక్టోబర్ 20,మనం న్యూస్:** గుండాల, మండలంలోని మాసాన్పల్లి అంబాల మరిపడిగా సీతారాంపురం రామవరం గుజ్జు బావి తదితర గ్రామాలలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాలలోని దేవాలయాల వద్ద పూజలు నిర్వహించి గ్రామంలో గడపగడప ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పార్టీ శ్రేణులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ స్థలం పరిశీలన జిల్లా ఎస్పీ కే అపూర్వరావు



**మునుగోడు అక్టోబర్ 20(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలో అక్టోబర్ 26న జరిగే ముఖ్యమంత్రి గారి బహిరంగ సభ సందర్భంగా, భద్రతా దృష్ట్యా సభ ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ మరియు పార్కింగ్ స్థలంను పరిశీలించిన జిల్లా యస్.పి కె.అపూర్వ రావు IPS ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు నిర్వహించే బహిరంగసభ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత దృష్ట్యా మునుగోడు లో ఏర్పాటు చేసే సభా ప్రాంగణాన్ని,హెలిప్యాడ్,మరియు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డి.ఎస్పి శ్రీదర్ రెడ్డి, చండూరు సిఐ వెంకటయ్య, మునుగోడు యస్.ఐ వెంకటేశ్వర్లు, పగిలి సతీష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద అన్నదానానికి భారీగా హాజరైన భక్తులు



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 20 (మనం న్యూస్):** దుర్గా మాత శరన్నవరాత్రుల సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రం శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, అన్నదానం దాతలు నంగునూరి రమేష్, బ్రహ్మచారి, పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**మునుగోడు అక్టోబర్ 20(మనం న్యూస్)** మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం రోజున ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే:అనీల్‌రెడ్డి





**వలిగొండ, అక్టోబర్ 20(మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఏర్పడి తీరుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపురం మత్స్యాద్రి వేములకొండ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వేముల కొండ, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, గుర్నాథ్ పల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పార్టీ అని, ఒక వ్యక్తికి ఒక కుటుంబానికి సంబంధించిన పార్టీ కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అన్నారు. 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో గ్యారెంటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అధికారంలో వచ్చిన మొదటి క్యాబినెట్ లోనే అమలు చేస్తామన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజలను దోచుకుంటూ అవినీతి పాలన చేస్తున్నారని అవినీతి పాలన అంతం చేయడానికి కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ఇచ్చింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీయే అని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కొద్ది మంది మాత్రమే అధికారం చేపట్టారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాయానికి వత్తాసు పలుకుతుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బిజెపికి బీ టీముగా పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, గరిసె రవి, బెలిదే నాగేశ్వర్, ఉలిపే మల్లేశం, బద్దం సంజీవరెడ్డి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య, పసల జ్యోతి విజయనంద్, బత్తిని సత్యనారాయణ, రేకల ప్రభాకర్, బత్తిని లింగయ్య, జానకి రాములు, పులిపలుపుల రాములు, కొండూరు సాయి, సామ చంద్రారెడ్డి, సూది నర్సిరెడ్డి, కందాటి నిఖిల్ రెడ్డి, సోలిపురం నర్సిరెడ్డి, సూది మహేందర్ రెడ్డి, సామ తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల గురించి ప్రచారం



**మునుగోడు అక్టోబర్ 20(మనం న్యూస్)** మునుగోడు మండల ఇప్పర్తి గ్రామంలో శుక్రవారం రోజున శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల గురించి ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు సురుగి నరసింహ గౌడ్, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ముఖ్యంగా 1: రెండు లక్షల రుణమాఫీ 2. సిలిండర్ ధర 500 రూపాయలు 3.మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ 4.18. సంవత్సరాలు పైబడిన మహిళా విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటర్లు 4. నిరుద్యోగులకు 4000 చొప్పున నిరుద్యోగ భృతి 5. గృహ జ్యోతి. ప్రతి కుటుంబానికి 200. యూనిట్ల కరెంటు ఫ్రీ .6. లేనివారికి ఇంటి స్థలం ఐదు లక్షల రూపాయలు . యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు పైన ప్రజలకు వివరించాలని కోరుతూ టిపిసిసి ప్రధాన కార్యదర్శి %ు% మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చల్లమల్ల కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఇప్పర్తి కిస్టపురం గ్రామంలో ఇల్లు ఇల్లు గడప గడప తిరుగుతూ ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, ఎంపిటిసి భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ మల్లయ్య, జిగిని లింగారెడ్డి, మద్ధి చంద్రారెడ్డి, బూడిద నరసింహ, ఆవుల సైదులు, గుండాల గోవిందు, చీమల రాకేష్, పాసు కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**భువనగిరి టికెట్టు బీసీలకే ఇవ్వాలి...**

**-పంజాల రామాంజనేయులు గౌడ్**



**వలిగొండ, అక్టోబర్ 20 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని భువనగిరి టికెట్టు బీసీలకు కేటాయించాలని భువనగిరి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి టికెట్టు బీసీలకు కేటాయిస్తామని చెప్పారని కోపంతో అనిల్ కుమార్‌రెడ్డి పార్టీ మారినప్పటికీ తమ పార్టీలోనే ఉంటూ గత నాలుగు నెలల నుండి పార్టీని కాపాడుకుంటూ వస్తున్నానని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడే వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తుమ్మల యుగేందర్ రెడ్డి ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. తాను గత 30 సంవత్సరాల నుండి పార్టీకి సేవలు అందిస్తున్నానని మూడుసార్లు సర్పంచిగా, రెండుసార్లు ఎంపీటీసీగా పనిచేయడం జరిగిందని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తమ సామాజిక వర్గానికి 45,000 ఓట్లకు పైగా ఉన్నాయని అన్ని సామాజిక వర్గాల అండదండలు తనకు ఉన్నాయని అందుకే భువనగిరి టికెట్టు తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్, పంజాల రమేష్, కుందారపు శివ, మునుకుంట్ల అశోక్, బొడిగె మైసయ్య, గోగికార్ వేణు, గొలుసుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు

## మానవత్వం చాటుకున్న లోడి నరేష్



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 20(మనం న్యూస్):** మండల కేంద్రంలో భువనగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై హైదరాబాద్ నుండి తిరు మలగిరి వెళు _న్న ద్విచక్ర వాహనం మోత్కూర్ నుండి ఆత్మకూర్ వైపు వస్తున్న ద్విచక్ర వాహ నం రెండిటికి అదుపు తప్పి ఆక్సిడెంట్ జరిగి ంది. తిరుమలగిరికి చెందిన చరణ్ అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడే అందు బాటులో ఉన్న లోడి నరేష్ అతనికి ప్రథమ చికిత్స దగ్గరుండి చేపించి వాళ్ళ ఊరికి క్షేమంగా పంపారు. ఇంకా మానవత్వం బతికే ఉంది అని నిరూపించుకున్నాడు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**బీబీనగర్: అక్టోబర్20, (మనంన్యూస్):** మండలంలోని పెద్దపలుగుతండా, చిన్నపలుగు తండాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువకులు శుక్రవారం రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు బుచ్చాలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ చందర్ నాయక్, బానోతు సంతోష్ నాయక్, రమేష్, లక్ష్మన్, వీర, పాండు, సంతోష్ చిన్న, బాలాజీ, పాండు, శంకర్, నామ సంతోష్, శ్రీనివాస్, సిరి, కుమార్, నరసింహ, విజయ్, మహేందర్, రాజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సర్వసభ సమావేశం




**చింతలపాలెం మండలం అక్టోబర్ 20 (మనం న్యూస్):-** మండల పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు సర్వసభ్య సమావేశం ఉదయం 11.00 గం.లకు మండల అధ్యక్షులు కొత్త మద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఇట్టి సమావేశము నందు అధ్యక్షుల వారు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులందరూ సమావేశములకు సకాలంలో హాజరు కావాలని తెలియపరుస్తూ ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ. జె . శ్రీనివాస రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీ పి. శ్రీనివాస రావు, గౌరవ ఎంపీటీసీలు , గౌరవ సర్పంచ్ లు మాట్లాడుతూ రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియ పరిచినారు. ఈ కార్యక్రమములో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న గూడూరు



**భువనగిరి, అక్టోబర్ 20 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని సావర్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనక దుర్గమాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి అక్కడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది. మరియు భువనగిరి పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి అక్కడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించి అమ్మ వారి చీరను కానుక గా ఇవ్వడం జరిగింది.

# ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**మనం మోత్కూర్:** ఆరాధ్య పౌండేషన్ జిల్లా నూతన కమిటీ ని శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ని వై జె ఫంక్షన్ హాల్ లో ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణీ శ్రీకాంత్ రాజ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా గనగాని నరసింహ, గౌరవాధ్యక్షులుగా దబ్బేటి సోంబాబు, ఉపాధ్యక్షులుగా రాచకొండ సత్తయ్య, రాజపేట శోభన్,ప్రధాన కార్యదర్శిగా బాల్నే రాజు ,కార్యదర్శిగా చిత్తలూరు సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఓర్సు కృష్ణ ,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుంగపట్ల యాకయ్య, అధికార ప్రతినిధిగా సుధగాని పాండు, కోశాధికారిగా అన్నెపర్తి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా సూరారం నరసింహతో పాటు మరో 10 మందిని జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం మోత్కూర్ మండల కమిటీ ఎన్నిక జరిగింది ఆరాధ్య ఫౌండేషన్ మోత్కూర్ మండల అధ్యక్షులుగా కురుమేటి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాములు ,గౌరవ అధ్యక్షులుగా లెంకల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా కొల్లు సైదులు, సూరారం నరసింహ ,కార్యదర్శిగా మెడబోయిన యాదగిరి, సహాయ కార్యదర్శిగా అజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆకుల మహేష్ ,అధికార ప్రతినిధిగా గుండు వెంకట నర్సు, కోశాధికారిగా ఎం వాసు, సోషల్ మీడియా కన్వీనర్‌గా గుంటి సతీష్ తోపాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్రె సురేష్,గౌరవ అధ్యక్షుడుగా నోముల రమేష్,ప్రధాన కార్యదర్శిగా పోచం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా ఆలకుంట్ల వేణు,రాజ్ కుమార్ లను ఎన్నుకున్నారు.

# హీట్ ఎక్కుతున్న నకిరేకల్ రాజకీయాలు

- బీఆర్ఎస్ గూటికి చేరనున్న చెరుకు సుధాకర్...
- అదే దారిలో మరి కొంతమంది కాంగ్రెస్ అసమ్మతి నేతలు
- ఎంపీపీ దంపతుల అడుగులు ఎటు వైపు అనే దానిపై జోరుగా సాగుతున్న చర్చ...





**నకిరేకల్, అక్టోబర్ 20,(మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నకిరేకల్ రాజకీయాలు హీట్ ఎక్కుతున్నాయి. తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గులాబీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. అదే దారిలో మరి కొంతమంది కాంగ్రెస్ అసమ్మతి నేతలు బీఆర్ఎస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. అయితే నకిరేకల్ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు అడుగులు ఇప్పుడు ఎటువైపు పడతాయని చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది.. నకిరేకల్, కేతెపల్లి మండలంలో అనేకమంది ఆత్మీయులను, అనుచరులను కలిగి తమకంటూ ఓ ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకోని నిత్యం ప్రజల్లో ఉంటూ బిజీఆర్ ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు మేము ఉన్నానంటూ భరోసా కల్పిస్తున్నారు.

**రెండు మండలాలపై పట్టున్న నేత...**

నకిరేకల్, కేతేపల్లి ఈ రెండు మండలాలపై గట్టి పట్టున్న బలమైననేతగా బచ్చుపల్లి గంగాధర్‌రావు పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తో ఉన్న అయన స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల తన జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అయితే ఇప్పుడు ఆయన అడుగులు నకిరేకల్ రాజకీయాలపై ఖచ్చితంగా ప్రభావం చూపించనున్నాయనే అభిప్రాయాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీనిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

**యూత్ ఓట్లే కీలకం...**

ఈ ఎన్నికల్లో యూత్ ఓట్లే కీలకంగా మారనున్నాయి. ఎన్నికల్లో 18 నుంచి 39 ఏళ్ల లోపు నవ,యువతరం ఓట్లు కీలకం కానున్నాయి. అయితే ఈ యూత్ ఓట్లపైనే అభ్యర్థుల గెలుపు ఓటములు ఆధారపడనున్నాయి. ఎలాగంటే తమ ఊర్లతో పాటు, కుటుంబాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఉండేది యువకులే. నకిరేకల్,కేతేపల్లి మండలాల్లో సుమారు 5000 మంది యువకుల ఫాలోయింగ్ కలిగి ఉన్న బచ్చుపల్లి గంగాధర్ రావు. ఈ రెండు మండలాల్లో సుమారు 15వేల నుంచి 20వేల ఓట్లపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదని ప్రచారం జరుగుతుంది. గంగాధర్ రావు ఎటు వైపు మొగ్గు చూపితే ఆ అభ్యర్థులకు విజయ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జోరుగా ప్రచారమైతే సాగుతుంది.. అయితే ఆయన మాత్రం ఎవరికి మద్దతు ఇస్తారనే విషయాన్ని ఇంతవరకు ప్రకటించలేదు. ప్రజలు, తన అనుచరుల ఆలోచనలకు అనుగుణంగానే తన నిర్ణయం ఉంటుందని ఆయన చెబుతున్నట్లు సమచారం. ఏది ఏమైనా ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నకిరేకల్ రాజకీయాలు ఇంకా మారుతాయని అనే మాటే వినిపిస్తోంది.

# మా సర్కార్ బడి అమ్మ ఒడి..!



- అన్ని ఆత్మీయ జ్ఞాపకాలే..!
- స్కూల్ డేస్‌ను హ్యాపీగా గడపాలి..!

**మిర్యాలగూడ అక్టోబర్ 20 (మనం న్యూస్)** : ఉత్తమ భవితకు బాటలు పడాలని మా పేద మద్య తరగతి తల్లి తండ్రులకు కోరిక మేరకు అమ్మ ఒడి లాంటి సర్కార్ బడికి చేరిన మాకు చల్లని చెట్ల నీడలో విశాలమైన స్థలంలో ఆటలను, తరగతి గదిలో విజ్ఞానం పంచి వెలకట్టలేని జ్ఞాపకాల సంపదను తమకు ఇచ్చిందని నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థినులన్నారు. శుక్రవారం 1999 సంవత్సరంలో మిర్యాలగూడ ప్రభుత్వ బాలికల పాఠశాలలో టెన్త్ చదివిన విద్యార్థినిల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. గెస్ట్ లుగా టీచర్లు శిరీష, దుర్గారాణి హాజరు కాగా వీరిని పూర్వ విద్యార్థినిలు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థినిలు మాట్లాడారు. సుమారు 24 ఏళ్ల అనంతరం కలిసిన తమకు అన్ని ఆత్మీయ జ్ఞాపకాలే ఉన్నాయన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలకు తావులేని స్కూల్ డేస్ ను ప్రతి స్టూడెంట్ హ్యాపీగా గడుపుతూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఉద్యమకారులకు పెద్దపీట వేస్తానని మాట తప్పిన కాంగ్రెస్

- కాంగ్రెస్లో ఆత్మగౌరవం లేకపోవడంతో కాంగ్రెస్కు రాజీనామా చేస్తున్నా
- ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ చెరుకు సుధాకర్

**నల్గొండ-అక్టోబర్ 20వ (మనం ప్రతినిధి)** ఉద్యమకారులకు పెద్దపీటవేస్తామని, బీసీలకు సముచిత స్థానం ఉదయపూర్ తీర్మానానికి అనుగుణంగా రాజకీయ అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ మాట ఇచ్చి తప్పిందని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్బీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా 55 మందిని ప్రకటిస్తే అందులో 12 మాత్రమే బీసీలకు కేటాయించారని, అందులో ఐదు సీట్లు హైదరాబాదులో ఏనాడు కాంగ్రెస్ డిపాజిట్ కూడా దక్కించుకోని ప్రాంతాలేనని, బీసీలను వెక్కిరించడానికి స్టార్ క్యాంపెట్నర్ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి 12 సీట్లు బీసీలకు ఇచ్చామని గొప్పగా చెబుతూ వెక్కిరిస్తున్నారని ఆరోపించారు. నాతో పాటు తెలంగాణ ఇంటి పార్టీ నాయకులు పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్న ప్రకటన ఇచ్చి చేరినప్పటికీ మీరు ఎప్పుడూ మళ్ళీ ఇంటి పార్టీ నాయకుల్ని చేర్చుకునే ప్రయత్నం చేయకపోయినా, సభ పెట్టకపోయినా మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా విస్తృతంగా మా సర్వశక్తుల్ని కాంగ్రెస్ విజయం కోసం దార పోశామన్నారు. మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం మినహాయించిరాజకీయ అవకాశాలకు చోటు లేకుండా పోయిందని, ఢిల్లీలో వార్ రూమ్ ముందు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ధర్నా చేసింది మీకు తెలిసిందేనని గుర్తు చేశారు. ప్రజా తెలంగాణ కోసం కాంగ్రెస్.. దొరల తెలంగాణ కై బిఆర్ఎస్ అంటూ ఆచరణలో కాంగ్రెస్ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తల ఎడల ఉద్యమకారుల ఎడల సామాజిక శక్తుల యెడల ఎంత కరుడుగట్టిన భూస్వామ్య స్వభావాన్ని కలిగి ఉన్నామో ఈ మధ్యకాలంలో జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. పార్టీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదవితో పాటు సముచిత గౌరవం ఇచ్చినప్పటికీ నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి విపరీత ప్రవర్తనను నిలువరించడంలో కాంగ్రెస్, ఉత్తంకుమార్ రెడ్డి, జానారెడ్డి ఏ ప్రయత్నం చేయకపోవడంతో ఆయన మరింత చెలరేగిపోయారని, చివరకు భువనగిరి పార్లమెంటు మా జాగీర్ అయినట్లు నేను పని చేస్తున్న నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసమైన సమాచారం ఇవ్వకుండా, చర్చించకుండా వేముల వీరేశంని అభ్యర్థిగా ప్రకటించడం దేనికి సంకేతమో తెలపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో గరిష్ట స్థాయిలో ఉద్యమం నడిపి, పోలిట్ బ్యూరో మెంబర్‌గా పనిచేసి వేలాది తెలంగాణ ఉద్యమకారుల ప్రజల మన్నలను పొందానని, ఉద్యమ సమయంలో నిర్బంధాన్ని అనుభవించి పీడీ యాక్ట్ లో అరెస్ట్ అయినా జిల్లా కార్యక్రమాల్లో ఎక్కడ వేదికలు ఎక్కకుండా కోమటిరెడ్డి గుండాలను పురమాయించడం గమనించారన్నారు. భట్టి పాదయాత్ర సందర్భంగా హత్య కేసులో నిందితుల్ని నన్ను కంట్రోల్ చేయడానికి కోమటిరెడ్డి అనుచరులు చేసిన ప్రయత్నం వీడియోలో స్పష్టంగా కనబడుతుందన్నారు. ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నందుకే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారికి ఎట్లా ప్రాధాన్యత పెంచుతున్నారో తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. రాజకీయ క్రీడలో భాగంగా కొందరిని సంతృప్తి పరచడం మీకు ఒక అలవాటుగా మారిందని, ఏ పదవి లేకపోయినా భరించవచ్చు కానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి ఇంతకంటే కొంత మెరుగ్గా ఉన్న మరో వేదిక వెతుకులాటలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. దేశంలో సెక్యులర్ ప్రజాస్వానికి శక్తుల్ని ఐక్యం చేసే క్రమంలో కాంగ్రెస్ పార్టీ మరింత బాధ్యతాయుతంగా తెలంగాణలో ప్రవర్తించాలని, దాని కార్యాచరణ ఉండాలని ఆశిస్తూ ఇన్ని రోజులు నాతో ప్రయాణించిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు, బడుగు బలహీన వర్గాల మనోభావాల్ని గుర్తించడంలో మీరు ముందు ఉండకపోతే రాహుల్ శ్రమ నిరర్థకమవుతుందన్నారు. కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి, చెరుకు లక్ష్మి, ఎస్కే చాంద్, సందీప్ కుమార్, వరుకుప్పల రామదాసు, పందుల సైదులు, తలారి యాదగిరి, అనంతుల మధు, పూల సైదులు, కొండేటి మురళి, నాగేంద్రబాబు, కోరే సాయి, జిల్లా సంపత్, చింతమల వెంకటేష్, భీమారం అంజయ్య, కోడి శ్రీజ, రాణి, సరిత, పాలకుంట్ల వెంకన్న, మమ్మద్ సోయల్, ముక్కామల శ్రీనివాస్, పల్లె సాయికుమార్, దినేష్, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, ఉపేందర్, కొత్తల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ హోదాలో పనిచేస్తున్న విద్యుత్ ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం




**చండూరు అక్టోబర్ 20 (మనం న్యూస్)** స్థానిక సత్య ఐటిఐ కళాశాలలో 1997 నుంచి 2023 వరకు చదివి విద్యుత్ సంస్థలలో వివిధ రకాల హోదాలో పని చేస్తున్న విద్యుత్ ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఆ కళాశాల యాజమాన్యం సన్మానం సభ శుక్రవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్ఞాపికతో పాటు షాలువతో ఘనంగా సన్మానం చేశారు. పలువురు ఉద్యోగస్థులు మాట్లాడుతు ఇదే కళాశాలలో చదివి ఉద్యోగం సాధించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని, ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులకు ప్రిన్సిపాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇక్కడ చదివి ఉద్యోగాలు సాధించడం కళాశాలకు మంచి పేరు ఇచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాందించిన ఉద్యోగస్థులకు, వారి అభివృద్ధికి, సహకరించిన యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. చాలామందికి ఉపాధి కల్పించడం ఈ కళాశాల గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య ఐటిఐ ప్రిన్సిపల్, డైరెక్టర్ చంద్రశేఖర్,మహేష్, వి.మల్లేష్, విజయ్, తీగల, వెంకటేశ్వర్లు, రామస్వామి, క్రాంతి , కృష్ణవేణి ప్రిన్సిపల్ ఆలీ వైస్ ప్రిన్సిపల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఆహారం పంపిణి

**చండూరు అక్టోబరు 20 ( మనం న్యూస్)**చండూరు పరిధిలోని చండూరు లక్కినెనిగూడెం గ్రామాలలోని గర్భిణి స్త్రీలు శుక్ర వారం రోజు చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగినది .హెల్త్ చెకప్స్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీలో ఇచ్చే ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ఆరోగ్య కేంద్రంలో అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాస రాజు, సూపర్వైజర్లు వెంకటరమణమ్మ, సిహెచ్ నరసింహ,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్స్ కేదారి, రాపోలు సునీత ,అస్మా, జగదీశ్వరి ,ఆయాలు- నాగమ్మ ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార హోరు బీఆర్ఎస్ జోరు

- ప్రచారంలో దూసుకెళ్తున్న గొంగిడి సునీత
- గులాబీ పార్టీకి జైకొడుతున్న సబ్బండ వర్ణాలు





**యాదగిరిగుట్ట అక్టోబర్ 20 (మనం న్యూస్)** గెలుపే లక్ష్యంగా ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం రాజపేట మండలం బసంతాపురం, నెమిల, బూరుగుపల్లి గ్రామాలలో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు నీరాజనం పట్టారు.ర్యాలీలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. స్వచ్ఛందంగా తరలివస్తున్న మహిళలు, యువతీ యువకులు, పార్టీ శ్రేణులు జై తెలంగాణ, జై కేసీఆర్, కారు గుర్తుకే మన ఓటు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు ప్రచార అస్త్రాలని అన్నారు.

సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వెళ్లి ప్రతి ఒక్క ఓటరుకు తెలిసి టిఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని పింఛన్లు 6016లకు పెంపు, ఆరోగ్య రక్ష 15 లక్షలకు పెంపు, రైతుబంధు సాయం 16 వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకు లు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతుం డడంతో మరింత బలం, బలగం పెరుగుతు న్నదని అన్నారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ శృతిఝును కలిసిన ఆడెపు వరలక్ష్మీ



**నల్గొండ-అక్టోబర్ 20 (మనం న్యూస్)** హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ కార్యాలయం నందు ఇటీవలే నూతనంగా మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శృతి ఓఝును మర్యాద పూర్వకంగా కలిసిన మీని అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ. మీని అంగన్వాడీ టీచర్లను అప్గ్రేడ్ చేసారు కానీ ఇంకా ఆర్డర్ కాపీ లు పెండింగ్ లో ఉన్నాయి అని, త్వరగా ఆర్డర్ కాపీ లు అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఇంకా పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.

# రాజకీయాలకతీతంగా ఆరాధ్య ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయి

## ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్



**మనం మోత్కూర్:** రాజకీయాలకతీతంగా ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతాయని, ఫౌండేషన్ ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేదని, ఫౌండేషన్ సభ్యులు ఇష్టానుసారంగా ఆయా పార్టీలకు ఓట్లు వేసుకోవచ్చని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు. శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వైజె ఫంక్షన్ హాల్‌లో ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ ,అడ్డగూడూరు మండలాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు, రాష్ట్రస్థాయిలో ఫౌండేషన్ సేవలు విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. గత నాలుగేళ్లుగా ఫౌండేషన్ చేస్తున్న సేవలను త్వరలోనే కేంద్ర ప్రభుత్వం గుర్తించనున్నట్లు చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామాల్లో ఆరాధ్య ఫౌండేషన్ బలోపేతమైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫౌండేషన్ ఎలాంటి రాజకీయ పార్టీలకు మద్దతు పలికే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మాజీ సర్పంచ్ డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరాధ్య ఫౌండేషన్ సేవలు దేశమంతటా మారుమోగే సమయం ఆసన్నమైందని, ఫౌండేషన్ సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం అభినందనీయమ న్నారు. ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎస్ఎన్ చారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు వెలిమినేటి జాంగిర్,తాడోజు ఆచారి,కల్వల నరేష్, జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహ, గౌరవ అధ్యక్షులు దబ్బేటి సోంబాబు, దత్తప్పగూడెం ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణ చారి, మాలిపురం సర్పంచ్ బెడిదే కరుణాకర్, కుర్మెటి యాదయ్య,ఆయా మండలాల బాధ్యులు అభిలాష్ యాదవ్, జైపాల్ నాయక్, సురిగి రాంచందర్ ,దుర్గయ్య, ధబ్బేటి నరసయ్య, వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి ,రాఘవరెడ్డి,బాల్ని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే



**చిట్యాల, అక్టోబర్ 20(మనం న్యూస్):** నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య. పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, అసెంబ్లీ ఎన్నికల ఇంఛార్జి బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి పీఠం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న పూజలు



**చింతపల్లి అక్టోబర్20 (మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) గాయత్రి పీఠం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గాయత్రి పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ క్రొవ్విడి సాయిబాబా శాస్త్రి నేతృత్వంలో దుర్గాదేవి(శ్రీ సరస్వతి దేవి) అలంకరణ తరుణంలో శుక్రవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో కలిసి ఉన్నప్పుడే ఎలాంటి సమస్యలైనా పరిష్కారం అవుతాయి అన్నారు. మూల నక్షత్రం సరస్వతి అలంకరణ పురస్కరించుకొని పదిమంది చిన్నారులచే దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు



- విలేకరుల సమావేశంలో నల్గొండ మండల ప్రజా ప్రతినిధులు

**నల్గొండ అక్టోబర్ 20 (మనం న్యూస్)** నల్లగొండ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నల్లగొండ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు మన్నే కృష్ణార్జున రెడ్డి మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా నల్గొండ మండలనికి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ మారుతున్నారని కొంత మంది అపోహలు సృష్టించే విధంగా ప్రజలను కన్ఫ్యూజ్ చేసే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు... ఇట్టి విషయాన్ని తాము ముక్తకంఠంతో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్‌ల మందిరం ఎంపీటీసీలు ఖండిస్తున్నామన్నారు. గ్రామాలలో కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ద్వారా, మా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి గారి ద్వారా మేము చేసిన అభివృద్ధిని... చూసి గ్రామాలలో ఓట్లు అడగలేని... కాంగ్రెస్ పార్టీ నాయకులు.. అసత్యపు ఆరోపణలు చేస్తూ తప్పుడు సమాచారాన్ని ప్రజలకు ప్రచారం చేస్తున్నారు. మా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో మేమంతా కలిసికట్టుగా పనిచేస్తూ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని 365 రోజులు మాకు అందుబాటులో ఉంటూ మేము ఏ క్షణం ఫోన్ చేసిన మా గ్రామాల సమస్యలు తీరుస్తూ మాకు ఎంతో దగ్గరయ్యారని... అభివృద్ధి ప్రధాన అజెండగా ముందుకు సాగుతున్న కంచర్లను.. ఓట్లతో ఢీకొనే శక్తి లేని... కాంగ్రెస్ అభ్యర్థి... మాపై తప్పుడు ప్రచారం చేస్తూ... పార్టీ మారుతున్నామని అపోహలు సృష్టిస్తూ... ప్రజలను నాయకులను కన్ఫ్యూజ్ చేస్తున్నారని... ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని మానుకోకపోతే.. కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో అడుగుపెట్టనివ్వమన్నారు.. సంతలో పశువుల మాదిరిగా.. డబ్బు నోట్ల కట్టలతో..,.మమ్ములను కొనలేరని... గతంలో మీరు ఇలాంటివి చేసి చావు దెబ్బ తిన్న విషయాన్ని మర్చిపోవద్దని... ప్రజలు అంత అమాయకులు కారని ముఖ్యంగా నల్లగొండ నియోజక వర్గ ప్రజలు... ఎంతో రాజకీయ చైతన్యవంతం కలిగిన వారు.. ఎందరో మహామహులు ఈ గడ్డ నుండి పోటీ చేశారని... నీ డబ్బు రాజకీయంతో గత 20 సంవత్సరాలుగా నల్లగొండ అభివృద్ధిని భ్రష్టు పట్టించావని ఇంకా నీ మాయపు మాటలకు... ఎవరు మోసపోరని.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. ఈరోజు నల్లగొండలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి వాళ్ళ కళ్ళ ముందు కనిపిస్తుందని.. ఎంతో రాజకీయ చైతన్యవంతమైన నల్లగొండ ప్రజలు... అభివృద్ధికి ఓటు వేసి నీకు తగిన శాస్తి చేస్తారని... నీ మాయ మాటలకు లొంగిన వారికి కూడా అదే గతి పడుతుందన్నారు. ఇకనైనా ఈ తప్పుడు విధానాన్ని వదులుకొని నీ హయాంలో ఏమీ అభివృద్ధి చేశావో ప్రజల వద్దకు వెళ్లి చెప్పుకొని ఓట్లు అడగాలని తెలియజేస్తున్నామన్నారు. తామంతా మరింత పట్టుదలతో పనిచేసి నల్లగొండ శాసనసభ్యునిగా మళ్లి కంచర్ల భూపాల్ రెడ్డి గారిని అఖండమైన మెజార్టీతో గెలిపించడానికి తాము శాయశక్తుల కృషి చేస్తామని.. ప్రజలంతా మా వెంటే ఉన్నారని అన్నారు.ఇంకా ఈ సమావేశంలో బకరం వెంకన్న, ఎంపీటీసీ రాజుపేట మల్లేష్, సర్పంచులు పబ్బత్ రెడ్డి రవీందర్ రెడ్డి, సైదులు, తిరుమలేష్ మాట్లాడారు ఈ సమావేశంలో నల్గొండ రూరల్ మండలానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు అందరూ పాల్గొన్నారు.

# దామరచర్ల యూత్ కాంగ్రెస్ నాయకుల నిరసన

- సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ మెడకు ఉరి తాళ్లతో నిరసన
- కాంగ్రెస్ పార్టీ బత్తుల లక్ష్మ రెడ్డి (BLR) గారికే టికెట్ కేటాయించాలని రాష్ట్ర నాయకత్వాన్ని, జాతీయ నాయకత్వాన్ని కోరిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**దామరచర్ల సెప్టెంబర్ 20(మనం న్యూస్ ):** స్థానిక దామరచర్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెడకు ఉరి తాళ్లతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లియూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనవత్ సిద్దు నాయక్ మాట్లాడుతూలి గత ఎన్నో సంవత్సరాలనుండి పార్టీ కోసం పార్టీ ఎదుగుదల కోసం అపహోర్నిశలు కృషి చేస్తూ లిఅధికార పార్టీ ఆగడాలను భరిస్తూ తలల మీద కేసులు వేసుకొని జైలు జీవితాలను గడిపి ఇన్ని కష్టాలను పడ్డాము.లి మహా కూటమి లో భాగంగా మిర్యాలగూడ టికెట్ సిపిఎం కు కేటాయిస్తారు అనే టీవీ చానళ్ళ ప్రచారం తో మా గుండెల్లో రైళ్లు పరుగేత్తుతున్నాయి. సర్వేల ఆధారంగానే టికెట్ కేటాయిస్తామనే మాటను మేము స్వాగతిస్తున్నాము. లిగతంలో మేము 2,3 సార్లు కూటమిలో సిపిఎం నే గెలిపించాము. మాకు ఈ ఒక్క సారి అవకాశం ఇవ్వగలరని జాతీయ నాయకత్వాన్ని కోరుతున్నాము. ఒక వేళ టికెట్ ఇవ్వకపోతే ముక్కు ముడి రాజీనామాల పర్వం మొదలైతదని మరియు రెబల్ గా బరిలో నిలవడం కాయంలి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.సిపిఎం వారికీ గత ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒక్క సారి తెలుసుకోండి. లిమా నాయకుడు %దీూ=% గారు తన స్వంత ఆస్తులను అమ్మి ప్రజలకు సేవ చేస్తున్నాడు అతనిని ఆశీర్వదించడానికి సంపండ్ల వర్గాలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నాయి. మాకు అవకాశాన్ని కల్పించండి 50 వేల మెజారిటీ తో గాంధీ భవన్ కు గిఫ్ట్ గాలి పంపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ గారు మరియు సర్పంచ్ బంటు కిరణ్ గారు అదే విదంగా మోహన్ నాయక్, కోటి రెడ్డి, దుర్గ ప్రసాద్, సైదా నాయక్, రవి నాయక్, వేణు, సురేష్, రాంబాబు నాయక్, పవన్ నాయక్, మహేష్ యాదవ్,రాకేష్ నాయక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్వేచ్ఛపూరిత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




### బూత్ స్థాయి అవగాహన సదస్సులో ఎమ్మార్వో దశరథ

**చిట్యాల, అక్టోబర్ 20(మనం న్యూస్):** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఆఫీసు నందు చిట్యాల తహసిల్దార్ దశరథ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బూత్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో, నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి అవకతవకలు జరగకుండా విశ్వసనీయంగా, సజావుగా, పారదర్శకంగా జరగటానికి అందరూ సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛపూరిత వాతావరణం లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనే వాతావరణం నెలకొల్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ దశరథ , ఎస్ఐ ఇరుగు రవి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### గుండ్రాంపల్లి గ్రామంలో బూత్ స్థాయి అవగాహన సదస్సు



**చిట్యాల, అక్టోబర్ 20(మనం న్యూస్):** చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో డిప్యూటీ ఎమ్మార్వో రాగ్య నాయక్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, పారదర్శకంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణం లో రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యదర్శి కృష్ణయ్య, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన వేముల వీరేశం





**చిట్యాల, అక్టోబర్ 20(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. చిట్యాల మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన చిట్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానలపై ప్రసంగించారు. మొదటి నుండి కష్టపడిన కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ స్కీములను గ్రామ ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని, మన లక్ష్యం కేసి అన్ని గద్దెదించడమే అని, చిట్యాల పరిధిలోని వివిధ పార్టీ లకు చెందిన కార్యకర్తలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో పోకల దేవదాస్, శేపూరి యాదయ్య, చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, కాటం వెంకటేశం, బట్టు ఐలేష్, గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి

- పెద్ద కందుకూరులో గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 20 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు సీస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు, కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. 10 సంవత్సరాలలో కెసిఆర్ తెలంగాణలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తోపాటు ఆలేరు నియోజకవర్గం లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాకముందు గ్రామాల పరిస్థితి ఎలా ఉండే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఇప్పుడు గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంది సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, మచ్చ ముత్యాలు, కందుల మల్లేష్, వేముల సత్యనారాయణ, గుల్లపల్లి కృష్ణ, గుల్లపల్లి నరసింహులు, గుర్రం మహేందర్, సీసా వేణు, జుట్టు కృష్ణా, గుర్రం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.